

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కర్నూలు నంద్యాల

శనివారం | 14 ఫిబ్రవరి 2026

పేజీలు 8



పుష్ప పల్లకీ పై ఆశీనులైన స్వామి అమ్మవార్లు


హరోం హర.. రావయ్యా శివయ్య


కనిపించరా..ముక్కంటీశ్వరా


మల్లన్న భక్తులకు లడ్డు ప్రసాదం పంపిణీ చేస్తున్న నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి


పద పదా శివయ్య ను చూద్దాం పద

## శివ శివ శంకర్..

- శోభాయమానంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు
- పుష్ప పల్లకీలో దేవ దేవుళ్ల విహారం
- స్వామి అమ్మవార్లను దర్శించుకుని పరవశించిన భక్తజనం

# భక్తవ శంకర్!


పాతాళ గంగ.. భక్త జనం మురవంగా

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలంలో శివరాత్రిబ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శుక్రవారం భ్రమరాంబ సమేత మల్లికార్జునుడు పుష్పపల్లకీలో విహరిస్తూ దేదీ ప్యమానంగా భక్తులకు దర్శనమిచ్చారు.క్షేత్ర పుర వీధుల్లో నిర్వహించిన పుష్ప పల్లకీ గ్రామోత్సవంలో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు. పుష్ప పల్లకీని వివిధ రకాల సుగంధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆశీనులు చేశారు. ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పల్లకీ సేవలో పాల్గొని తరించారు. భక్తజనవాహిని ఉత్సవ మూర్తులను కనులారా దర్శించి కర్పూర నీరాజనాలు సమర్పించింది.

మిగతా 2లో

### రావణ వాహనం పై విహరించిన

## మహానందీశ్వరుడు


రావణ వాహనంపైకొలువుదీరిన స్వామివారు

- మహానంది క్షేత్రంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- సకల దేవతలకు ధ్వజారోహణం
- వైభవంగా హెూమాలు
- రావణ వాహనం పై స్వామివార్ల గ్రామోత్సవం

**మహానంది, మేజర్న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల ప్రారంభ పూజల్లో భాగంగా ఉదయం శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు పంచామృతాభిషేకాలను నిర్వహించారు.

మిగతా 2లో


మహానంది క్షేత్రంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

### అసెంబ్లీలో బిల్లులు ప్రవేశపెట్టిన

## మంత్రి టీజీ.భరత్


అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడుతున్న మంత్రి టీజీ భరత్

### నిరుద్యోగులను మోసం చేస్తున్న

## వ్యక్తి అరెస్టు


ముద్దాయి అరెస్టు చూపుతున్న డిఎస్పీ

## మల్లన్నను దర్శించుకున్న కలెక్టర్

- సాధారణ భక్తులతో కలిసి ఉచిత క్యూలైన్ లో వెళ్లిన కలెక్టర్ రాజకుమారి
- క్యూలైన్లలో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ పరిశీలన
- 20 నిమిషాల్లో దర్శనం పూర్తి
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా


సామాన్య ప్రజలతో కలిసి మల్లన్న దర్శనానికి వెళ్లుతున్న కలెక్టర్ రాజకుమారి

సూర్య

శనివారం | 14 ఫిబ్రవరి 2026

# శివ శివ శంకర..భక్తవ శంకర!

(మొదటి పేజీ తరువాయి)



కొండలు.. కోనలు దాటి వస్తున్నాం.. మమ్మేలు మల్లన్నా

గంగాధర మండపం నుంచి ప్రారంభమైన గ్రామోత్సవం సంది మండపం,బయలు వీరభద్రస్వామి ఆలయం మీదుగా రాజగోపురం వరకు సాగింది. జానపద కళాకారుల నృత్య ప్రదర్శనలు, డ్రమ్స్, డప్పులు, తప్పెట్లు,మేళతాళాలు, భజంత్రీలు,శంఖానాదాల కోలాహలం నడుమ గ్రామోత్సవం నేత్రానందభరితంగా సాగింది. ఆయా పూజల్లో శ్రీశైల దేవస్థాన ట్రస్టు బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు,పలువురు ట్రస్ట్ బోర్డు సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు ఆదివారం వారం సాయంత్రం శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు గజ వాహనసేవ,గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహిస్తారు.

**శ్రీశైలం.. శివమయం :** శివ భక్తులతో శ్రీగిరి నిండిపోయింది.ఎటు చూసినా శివభక్తుల భజనలు, శివనామస్మరణలు,పూజలతో శ్రీశైల క్షేత్రంమారుమోగుతోంది.బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు తండోప తండాలుగా తరలివస్తున్నారు. నల్లమల అటవీ ప్రాంతం మీదుగా భక్తులు పాదయాత్రగా వస్తున్నారు. వృద్ధులు, మహిళలు,చంటిపిల్లల తల్లులు సైతం ఎండను లెక్క చేయకుండా కదలివస్తున్నారు.పాతాళగంగలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి, కృష్ణమ్మకు వాయనం సమర్పిస్తున్నారు.అనంతరం క్యూలైన్ల వద్దకు చేరుకుని శ్రీశైల మల్లన్న దర్శనానికి వెళ్తున్నారు. భక్తుల రద్దీతో ఆలయ క్యూలైన్లన్నీ నిండిపోయాయి.



కొండంతా జనం

**భక్తులకు ఉచిత లడ్డూ ప్రసాదం :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బ్రహ్మోత్సవాల్లో ఉచిత లడ్డూ ప్రసాదం పంపిణీ చేస్తున్నారు.నాలుగు రోజులుపాటు క్యూలైన్లలో స్వామిఅమ్మ వార్లను దర్శించుకున్న భక్తులకు అమ్మవారి ఆలయం వెనుక గోపు రం వద్ద ఉచిత లడ్డూ ప్రసాదం అందజేస్తున్నారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# రావణ వాహనం పై విహరించిన మహానందీశ్వరుడు

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం అలంకార మండపంలో వేదపండితులు బ్రహ్మశ్రీ రవిశంకర్ అవధాని నాగేశ్వర శర్మ, హనుమంత శర్మ , శాంతా రాం భట్‌లతోపాటు ప్రత్యేక వేదపండితుల వేదమంత్రాలతో గణపతి పూజ, పుణ్యాహ వాచనం, ఋత్విక్ వరణ, కలశ పూజలు, అగ్ని ప్రతిష్టాపణ హోమాలను నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను కంకణదారులను చేశారు. ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి విశేష పూజలను నిర్వహించారు. సాయంకాల సమయంలో పుట్టమన్ను సేకరించి వాస్తు, వరుణ హోమాలను నిర్వహించారు. బ్రహ్మోత్సవాల అంకురార్పణ పూజలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

**వైభవంగా ధ్వజారోహణం :** మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకై సకల దేవ తలకు ఆహ్వానం పలుకుతూ ధ్వజారోహణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం వేదపండితులు వేద మంత్రాలతో ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి ధ్వజపటానికి విశేష పూజలను నిర్వహించారు. అనంతరం సకల దేవతలకు బ్రహ్మోత్సవ ఆహ్వానం పలుకుతూ ధ్వజారోహణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ మధు, అధికారులు పాల్గొన్నారు.



ధ్వజారోహణం నిర్వహిస్తున్న దృశ్యం

**రావణవాహనంపై స్వామివార్ల గ్రామోత్సవం :** మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజున శ్రీ గంగా కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లు రావణ వాహనంపై ఆలయ మాడా వీధుల్లో విహరించారు. శుక్రవారం సాయంత్రం స్వామి, అమ్మవార్లను రావణ వాహనంపై కొలువుదీర్చి ప్రత్యేక అలంకారాలు నిర్వహించారు. అనంతరం ఆలయ వేదపండితులు వేదమంత్రాలతో ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డిచే విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివార్ల గ్రామోత్సవాన్ని ప్రారంభించి ఆలయ మాడా వీధుల్లో భక్తుల ఓంకార నామ స్మరణలతో అత్యంత వైభవంగా పల్లకి ఉత్సవం నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

★ వైకుంఠం దంపతులు నాయకులకు,కార్యకర్తలకు పిలుపు

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** వచ్చే స్థానిక సంస్థల సర్పంచ్,ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల విజయానికి మండలంలోని ప్రతి గ్రామంలో నాయకులు,కార్యకర్తలు విజయానికి కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, ఆలూరు ఇన్‌చార్జీ వైకుంఠం జ్యోతి పిలుపు నిచ్చారు.శుక్రవారం స్థానిక టీబిపి అతిథి గృహం ఆవరణంలో పార్టీ నిర్దేశం క్యాడర్ అంశాలపై మండల కార్యకర్తల సమావేశం జరగింది.ఈ సందర్భంగా కార్యకర్తల ఉద్దేశించి వారు మాట్లాడారు.గత వైసీపీ ప్రభుత్వం హయామంలో స్థానిక సంస్థల ఎన్నికలను ఆ పార్టీ నాయకులు బెదరింపులతో నామినేషన్ పత్రాలను చింపవేసి దౌర్జన్యంగా నిర్వహించడం జరగిందన్నారు.మా ప్రభుత్వ హయామంలో ప్రజాభిప్రాయ మేరకు ఎన్నికలను శాంతియుతంగా నిర్వహిస్తామని చెప్పారు.2029 సార్వత్రిక ఎన్నికల్లో కూడా కూటమి ప్రభుత్వం రావడం ఖాయమని మళ్లీ మూఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవుతారని వారు ధీమా వ్యక్తం చేశారు.వైఎస్సార్సీ పార్టీది పని అయిపోయిందని తలుపులను మూసుకోవాల్సిందేనన్నారు.ఇన్‌చార్జీ బాధ్యతను తీసుకుని నాలుగు నెలలు అయిందిని నియోజిక వర్గాలోని ఆరు మండలాల అభివృద్ధి పనులను చేస్తునన్నామన్నారు. స్థానికంలోని వాల్మికి సర్కిల్ నుండి బస్టాండ్ వరకు సీసీ రోడ్లు,హొళగుంద,ఢణాపురం ఆర్‌అండ్‌బి రోడ్డు నిర్మాణానికి రూ.11 కోట్లు నిధులు మంజూరైయ్యాయన్నారు.వచ్చే వారం పనులను మొదలు పెడుతున్నట్లు చెప్పారు.దేవరగట్టు,నెరణికి గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణానికి కోటిన్నర రూపాయిలు నిధులు మంజూరైయాయన్నారు.అభివృద్ధి పనులను నిర్వహిస్తు ప్రజా సమస్యల పరిస్కారానికి పాటు పడుతుంటే ఎమ్మెల్యే విరుపాక్షి ఎక్కడ అభివృద్ధి జరిగాయని ప్రశ్నిస్తున్నారని ఆయనకు అభివృద్ధి పనులపై సవాల్ విసురుతున్నట్లు చెప్పారు.టీడీపీ నాయకుల్లో కొంత వరకు ఈగో ఉందని అన్ని సర్దుకుంటాయన్నారు.పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు,కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు.అనంతరం పార్టీ పట్టణ,గ్రామాల కమిటిలను ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో కన్వీనర్ తిప్పయ్య,సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరి,ఈడిగ గోవిందగౌడ్,నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి,ఎల్లార్తి మల్లికార్జున,దుర్గప్ప,మురళిధర్,వీరనాగప్ప,మల్లికార్జున,యువ నాయకుడు రాజేంద్రగౌడ్,వీరనగౌడ,సవారప్ప,శేక్షావలి,ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్,నబిరసూల్,మోయిన్,విరేంద్ర, బోజ్జన్న, ఉసేన్‌పీరా,విరేశ్,మిక్కిలినేని శ్రీనివాసురావు,అయ్యప్ప,గిరి,అబ్దుల్ సుభాన్, ఆదాం,వలి,తాహేర్,జంగాలి రామాంజిని,నాగేంద్ర, చిదానంద, హనుమంతు,దర్గన్న,నాగరాజు పాల్గొన్నారు.



# మల్లన్నను దర్శించుకున్న కలెక్టర్

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీశైలం దేవస్థానంలో కొలువై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్లను నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఉచిత క్యూలైన్ ద్వారా సాధారణ భక్తులతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ క్యూలైన్లలో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు.ఉచిత దర్శన క్యూలైన్ల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు,తాగునీటి సరఫరా,పారిశుధ్య నిర్వహణ, శానిటేషన్ సదుపాయాలు,వైద్య సేవలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.క్యూలైన్లలో తాగునీటి సదుపాయం నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి కలుగుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకొని, అవసరమైన తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు.ప్రత్యేక దర్శనాల కంటే సాధారణ భక్తులకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహించిన సమర్థవంతమైన ఏర్పాట్ల ఫలితంగా సుమారు 20 నిమిషాల్లోనే శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్ల దర్శనం పూర్తి చేయగలిగామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉచిత క్యూలైన్ ద్వారా భక్తులకు తక్షణ దర్శనం కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. మహాశివరాత్రి వేళల్లో భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో, భక్తులు సంయమనం పాటిస్తూ, శివనామ స్మరణతో, దేవాలయ నియమ నిబంధనలు అనుసరిస్తూ దర్శనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# అసెంబ్లీలో బిల్లులు ప్రవేశపెట్టిన మంత్రి టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ రెండు బిల్లులు ప్రవేశపెట్టారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు బదులుగా మంత్రి టీజీ భరత్ ఏపి పురపాలక శాసనముల బిల్లు 2026ను, ఏపి పురపాలక శాసనముల 2వ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. బిల్లులు సభ ఆమోదం పొందినట్లు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రకటించారు.

# నిరుద్యోగులను మోసం చేస్తున్న వ్యక్తి అరెస్టు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నిరుద్యోగులే టార్గెట్‌గా ఔట్‌సోర్సింగ్, ప్రైవేటు ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసిన ముద్దాయి ఊటుపల్లి మహేంద్రబాబు అలియాస్ మహేంద్ర అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. శుక్రవారం 2వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో చిత్తూరు జిల్లా కమ్మవారి పల్లె ముద్దాయి మహేంద్రను విలేకర్ల ముందు హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రముఖ దినపత్రికలలో అడ్వర్‌టైజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసిన అనుభవంతో అమరావతి బిఎన్ పేరుతో స్థానిక టీవీ కేబుల్ నెటవర్క్ పెట్టుకుని జీవనం చేస్తున్న ముద్దాయి మహేంద్ర గతంలో వివిధ కంపెనీలకు వాంటెడ్ యాడ్స్‌ను చూసి అందులో ఉన్న ఉద్యోగాలకు తమకు తెలిసిన వారిని ఎక్కించి కంపెనీల వద్ద, వ్యక్తుల వద్ద కమీషన్ తీసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. అయితే ప్రస్తుతం ప్రైవేటు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తానని ప్రజలను మభ్యపెట్టి నమ్మించి అనంతపురంజిల్లాకు చెందిన బాబయ్య, నంద్యాల టౌన్‌కు చెందిన కందుకూరి శంకర్‌నారాయణగుప్త అనే వ్యక్తులను మోసం చేసి కందుకూరి శంకర్ నారాయణ గుప్త అనే వ్యక్తికి నకిలీ ఉద్యోగ నియామక ఉత్తర్వులు తయారు చేసి పంపాడని, ఇంకా కొంతమంది ఈ నేరం చేయడంలో భాగంగా ఉన్నారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టుటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజారావు, కానిస్టేబుల్ రంగమునిలు పాల్గొన్నారు.

# భోజనంలో నాణ్యత పాటించక పోతే చర్యలు

- పాఠశాలలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :** మధ్యాహ్న భోజనంలో వంట ఏజెన్సీవారు నాణ్యత పాటించక పోతేచర్యలు తీసుకుంటామని ఎంఈవోలు రామాంజినేయులు, నీలకంఠ అన్నారు. శుక్రవారం గోనెగండ్ల మోడల్ స్కూల్ లో బోజనం ను పరిశీలించారు. కోడిగుడ్లను, సాంబర్ను పరిశీలించారు. పిల్లలన బోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అయితే బోజనం ఫిర్యాదు కోసం పాఠశాలలో ప్రత్యేకంగా ఫిర్యాదుల బాక్సు ఏర్పాటు చేశామని అందుకు గాను విద్యార్థులు భోజనం సక్రమంగ లేక పోతే బహిరంగంగా చెప్పేందుకు ఇష్టం లేక పోతే ఫిర్యాదు ల బాక్సో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షహానాపర్విన్, సిబ్బంది పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



ప్రమాదంలో చనిపోయిన బండా నాగాంజనేయులు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండలం తిమ్మనాయునిపేట జంక్షన్ నుండి నాగిశెట్టిపల్లె వెల్లే రోడ్డులో వేర్‌హౌస్ గొడౌన్ దాటిన తరువాత జమ్మలమడుగు వైపు నుండి బండా నాగాంజనేయులు, తండ్రి నాగన్న (29) అంకిరెడ్డిపల్లె గ్రామం కొలిమిగుండ్ల మండలం ఇతను తన మోటార్ సైకిల్ ఏపీ04ఏపీ3705పై వస్తూ, తన స్నేహితుల కోసం బండా నాగాంజనేయులు మోటార్ సైకిల్‌ను వెనక్కి తిప్పుకొనుచుండగా అదే సమయంలో జమ్మలముడుగు వైపు నుండి ఏపీ 39 యుజి 3702 నెంబరు గల కారు డ్రైవరు కుల్లాయి రెడ్డి అను వ్యక్తి అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి మోటారు సైకిల్‌ను ఢీకొనగా బండా నాగాంజనేయులు అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనాస్థలానికి కొలిమిగుండ్ల సి.ఐ వెంటనే చేరుకొని విచారణ చేసి కేసు నమోదు చేయడమైనది.

# ఫార్మర్ రిజిష్టర్‌తోనే రైతులకు ప్రభుత్వ పథకాలు


మాట్లాడుతున్న ఏడీఏ మహుమ్మద్ ఖాద్రీ

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** ఫార్మర్ రిజిష్టర్ తోనే రైతులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని ఏడీఏ మహుమ్మద్ ఖాద్రీ అన్నారు. శుక్రవారం ఆయన గోనెగండ్లలో మాట్లాడుతూ ప్రభుత్వ కొత్త నిబంధనల ప్రకారం ప్రతి రైతు 11 అంకెల విశిష్ట సంఖ్యను పొందాలని కోరారు. ఫార్మర్ రిజిష్టర్లో నమోదు చేసుకున్న ప్రతి రైతుకు 11 అంకెల విశిష్ట సంఖ్య వస్తుందన్నారు. ఈ విశిష్ట సంఖ్య పొందిన రైతులకు మాత్రమే పీఎం కిసాన్ పథకం, మరియూ ఇతర ప్రభుత్వ పథకాలు వర్తిస్థాయని దీని కోసం రైతులు తమ సమీపంలోని రైలు సేవా కేంద్రం లోని సిబ్బందిని సంప్రందిచాలని కోరారు. దీని కోసం రైతులు తమ పట్టాదారుపాసుపుస్తకంను ఆధార్కార్డు, ఆధార్కార్డుకు లింక్అయిన ఫోన్ నెంబరును తీసుకొని రైతు సేవా కేంద్రంకు వెళ్లాలని 2 కోరారు. ఇప్పటి వరకు ఎమ్మిగనూరు డివిజన్లో 16585 మంది రైతులకు గాను 12780 మంది రైతులు ఫార్మర్ రిజిష్టర్ చేయించుకున్నారన్నారు. గోనెగండ్లలో 15119 మందికి గాను 12596 మంది, నందవరంలో 16059 మంది రైతులకు గాను 13021 మంది, మంత్రాలయం మండలంలో 10420 మంది రైతులకు గాను 8842 మంది రైతులు ఫార్మర్ రిజిష్టర్ చేయించుకున్నారన్నారు. మిగత రైతులు త్వరలోనే రిజిష్టర్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో హైమలత, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి నారాలోకేష్‌తోనే ఏపీ రాష్ట్ర విద్యాపురోగతి సాధ్యం

**-రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ**


మాట్లాడుతున్న రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తోనే ఏపీ రాష్ట్ర విద్యా పురోగతి సాధ్యం అని రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన గోనెగండ్ల లో మాట్లాడ స్తూ వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్మెంట్ చెల్లించకుండా విద్యార్థులను కాలేజీ యాజమాన్యాన్ని జగన్ ఎంతో ఇబ్బందులకు గురిచేశారని దీంతో కళశాల యాజమా న్యం విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారన్నారు. అయితే కూటమీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేసే విషయంలో బాగంగా శుక్రవారం రూ.1200 కోట్లను ఫీజ్ రియంబర్స్ మెంట్ పథకం కింద నిధులను విడుదల చేశారని తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో కూటమీ ప్రభుత్వంకు సాటి ఎవ్వరు లేరని అన్నారు. పేద మరియు మద్యతరగతి విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు రాముడు, లోకేష్ పాల్గొన్నారు.

# బ్రహ్మగుండం ఆలయానికి నూతన ప్రధాన ద్వారం ఏర్పాటు


ముఖద్వారానికి పూజలు చేస్తున్న దాతలు, గ్రామపెద్దలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని నాలుగు కిలోమీటర్ల దూరంలో వెలసిన శ్రీకామేశ్వరిసహిత బ్రహ్మగుండేశ్వర స్వామి దేవాలయ ముఖ ద్వారానికి టేకుతో తయారు చేసిన నూతన ప్రధాన ద్వారం ఏర్పాటు శుక్రవారం దాతల ద్వారా పూజాది కార్యక్రమాలతో నిర్వహించారు. ఈఓ ఆంజనేయులు ఆధ్వర్యంలో అర్చకులు సునీల్ మంత్రోచ్చారణల మద్య దాతలు డోన్‌కు చెందిన టిఈ.మాదవకృష్ణగౌడ్, లక్ష్మిదేవి దంపతులు, కోడుమూరుకు చెందిన ఎల్.పార్థసారథిగౌడ్, జానకి దంపతులు ముందుగా బ్రహ్మేశ్వరస్వామి, కామేశ్వరీదేవిలకు అభిషేకాలు, యజ్ఞం నిర్వహించారు. అనంతరం పూజాది కార్యక్రమాలతో ప్రధాన ద్వారాన్ని ప్రారంభించి, స్వామి వారికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొమ్మన పెద్దిరెడ్డి, బొమ్మన రమాకాంత్‌రెడ్డి, బొమ్మన రాజశేఖర్‌రెడ్డి, అమర్‌నాథ్‌శెట్టి, ఎల్లయ్యఆచారి, వార్డు మెంబర్ చాకలి మధు తదితరులు పాల్గొన్నారు.

# మారునీళ్ల చెలిమే చూతము రారండి



పూజలందుకుంటున్న శివుడు, మారునీళ్ల చెలిమే

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్‌:** బనగానపల్లె మండల పరిధిలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానానికి సమీపంలో ఉన్న మారునీళ్ల చెలిమే శివాలయం మహాశివరాత్రి సందర్భంగా ముస్తాబవుతుంది. మహాశివరాత్రి పర్వదినాన మారునీళ్ల చెలిమే నందు ఉదయం 9గంటల నుండి మరుసటిరోజు తెల్లవారుజామున 4గంటల వరకు మహాన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, లింగోద్భవ కాలం నందు జరుగుతును. పంచముఖ స్వామి వారికి పంచామృతాలతోటి అన్నాభిషేకం కాశీ గంగా జలాభిషేకం, పంచ పాత్రలు పంచ పుష్పాలతోటి స్వామి వారికి అభిషేక పూజలు స్వామి వారికి పంచ హారతుల నీరాజనం నిర్వహించనున్నట్లు మారునీళ్ల చెలిమే ఛైర్మెన్ రామకృష్ణా రెడ్డి, రామ్మోహన్ రెడ్డిలు తెలిపారు. ఈ శివాలయం సాక్షాత్తు పార్వతీదేవి ప్రతిష్టించిన ఆలయమని ఉమామహేశ్వరుడు కైలాసం నుంచి యాగంటిలో ఉద్భవించడానికి బయలుదేరగా అమ్మవారు రుతుక్రమం తప్పడంతో భూలోకంలో ఉద్భవించడానికి వెలుతున్న తరుణంలో జరగడంతో పార్వతీదేవి అమ్మవారు యాగంటి క్షేత్రానికి వద్దని కూతవేటు దూరంలో ఉన్న మారునీళ్ల చెలిమే కోనేరు శివాలయం దగ్గరకు చేరుకున్నారు. అక్కడ సాక్షాత్తు పరమశివుడే గంగను ఉద్భవింపజేశారు. ఆ గంగే నేడు మారునీళ్ల చెలిమేగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ పార్వతీదేవి అమ్మవారు స్నానం ఆచరించిన అనంతరం పూచించుకోవడానికి ఓ శివాలయాన్ని తానే ఏర్పాటు చేసుకున్నారు. ఐదు రోజులపాటు రుతుక్రమ స్నానాలు పరమశివుడి పూజలు ఇక్కడే ముగించుకొని అనంతరం యాగంటికి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానానికి చేరుకొని అక్కడ ఉద్భవించడం జరిగిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమానిన ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## రూ.3లక్షల 80 వేల నగదును తస్కరించిన దొంగలు

**కృష్ణగిరి ,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అమకతాడు టోల్‌ప్లాజా సమీపంలో గుర్తు తెలియని దుండగులు రూ.3లక్షల 80 వేల నగదును దోపిడికి పాల్పడ్డారని ఎస్సై జి.కృష్ణమూర్తి తెలిపారు.హైదరబాదు పట్టణానికి చెందిన డి.వినయ్‌కుమార్ అనే వ్యక్తి తన కారు డ్రైవర్ మంజునాథ్‌తో కలిసి అమకతాడు టోల్‌ప్లాజా సమీపంలో మంజీరా హోటల్‌లో భోజనం చేసి తిరిగి వచ్చి చూడగానే తన కారులో నుండి రూ.3లక్షల 80 వేల నగదును కాజేశారని బాధితుడు తెలిపారన్నారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. కేసు నమో చేసుకొని చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## మటన్, చికెన్ దుకాణదారులకు కౌన్సిలింగ్



**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** మహాశివరాత్రి జాగారణ సందర్భంగా ఆదివారం నాడు వెల్దుర్తి పట్టణంలో మటన్, చికెన్ దుకాణాలను బంద్ చేయాలని శుక్రవారం దుకాణదారులకు,యజమానులకు ఎస్సై స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణంలోకౌన్సిలింగ్ ఇచ్చారు.

# విద్యార్థినీ,విద్యార్థులకు ఉచిత అద్దాలు పంపిణీ



**పాములపాడు ,మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలోవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వమువిద్యతోపాటు ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత కల్పిస్తుందని ఆత్మకూరు కంటి వైద్యులు షేక్షావలి అన్నారు. శుక్రవారం మండలంలోని జిల్లా అంధత్వ నివారణ సంఘము ద్వారా వివిధ పాఠశాలలోని వేంపెంటలో 16మంది, భానుమొక్కుల10 మంది విద్యార్థులకు మరియుబానకచర్ల పాఠశాల4గురు మంది విద్యార్థులకు అంతకుముందుకంటి పరీక్షలు నిర్వహించినవారికి శుక్రవారం ఉచిత అద్దాలుపంపిణీ చేయడం జరిగినది. ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించిఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు స్మార్ట్ ఫోనుకు బానిసలు అయ్యి స్మార్ట్ ఫోన్ నిరంతరంగా చేస్తున్నారని వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేంపెంట హెచ్ఎం రఫీ భానుముక్కుల హెచ్ఎంలు మనోహర్, శ్రీనివాసులు మరియు బానకచర్ల హెచ్ఎం మక్బూల్ భాష ఆయా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత కందుకూరు, లింగం దిన్నె గ్రామాల్లో స్వర్ణ గ్రామపంచాయతీ తనిఖీలు


వివరాలు తెలుసుకుంటున్న ఎంపీడీవో నూర్జహాన్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** మండలంలోని పాత కందుకూరు, ఎస్. లింగందిన్నె గ్రామాల్లో స్వర్ణ గ్రామపంచాయతీలను, అంగన్వాడి కేంద్రాలను శుక్రవారం ఎంపీడీవో నూర్జహాన్ తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సిబ్బంది అందరికీ యుఎఫ్ఎస్ సర్వేతో పాటు అసంతృప్తిగా ఉన్న, మంజూరైన హోసింగ్ ఇళ్లు పూర్తి చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఇతర విషయాలపై సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సిబ్బంది అందరూ సరైన సమయంలో విధులకు హాజరై అటెండెన్స్ వేసి త్వరితగతిన కేటాయించిన పనులుపూర్తి చేయవలసిందిగా ఎంపీడీవో సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికారాన్ని గర్భిణులు బాలింతలకు సక్రమంగా పంపిణీ చేయాలని సూచించడంతో పాటు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో సూచించారు.

## ఆడుతూ పాడుతూ చదువాలి - ఏఎంఓ.మాధవిలత




**గడివేముల మేజర్ న్యూస్:** గడివేములలోని స్థానిక ఎంఈఓ కార్యాలయంలో జాదూ ఈపితారాలి పంపిణీ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ఏఎమ్ఓ మాధవి లత పాల్గొన్నారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ జాదూ ఈ పితారా అనే మ్యాజిక్ బాక్స్ నందలి వస్తువుల ద్వారా, ఆడుతూ పాడుతూ చదువును కొనసాగించవచ్చని, ఇందులో ఉన్న మెటీరియల్ వల్ల పిల్లలు ఆసక్తితో చదువు నేర్చుకుంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఈ మ్యాజిక్ బాక్స్ వల్ల పుస్తకాల భారం లేకుండా బొమ్మలు, కథలు, మరియు ఆటల ద్వారా పిల్లలకు అక్షరాలు, అంకెలు నేర్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మరియు సిఆర్ఎంటి లు పాల్గొన్నారు.

## పోతుగల్లులో 17 నుండి ఉరుసు ఉత్సవాలు

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పోతుగుల్లు గ్రామంలో ఈ నెల 17 నుండి 19 వరకు శ్రీ ఇమామ్ ఖాసిం స్వాముల వారి ఉరుసు ఉత్సవాలను నిర్వహిస్తున్నామని గ్రామ పెద్దలు తెలిపారు.ఈ నెల 17న గంధం,18న ఉరుసు,19న కిస్తీల కార్యక్రమాలను నిర్వహిస్తామని గ్రామ భక్తబృంద సభ్యులు తెలిపారు.

## లక్కసాగరంలో శ్రీ ఉమా మహేశ్వర స్వామి కళ్యాణోత్సవం

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని లక్కసాగరం గ్రామంలో ఈ నెల 15 నుండి 16 వరకు రెండు రోజులు శ్రీ ఉమా మహేశ్వర స్వామి కళ్యాణోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు పి.లక్ష్మీరెడ్డి,పి.రామకృష్ణారెడ్డి తెలిపారు.ఈ నెల 15న రుద్రాభిషేకం, మంగళహారతి,తీర్థప్రసాద వినియోగం,16న ఉదయం శ్రీ ఉమా మహేశ్వర స్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తామని వారు తెలిపారు.అనంతరం ప్రభోత్సవం,సాయంత్రం శ్రీ స్వామి వారి రథోత్సవం,పల్లకోత్సవం,నిర్వహి స్తామని ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

## ఘనంగా అల్లిసాహెబ్ స్వామి జియారత్

**-కొర్కెలు తీర్చాలంటు భక్తితో ఇసుకను సమర్పించిన భక్తులు**


అల్లర్లు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తున్న సీఐ చంద్రబాబు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో వెలసిన అల్లిసాహెబ్ స్వామి జియారత్ కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. వందలాది సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి లవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హెచ్ కైరవాడి గ్రామస్థులే కాక కర్నూలు, బళ్లారి, మహబుబనగర్, ఆదోని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఈ జియారత్ కార్య క్రమానికి హజరయ్యారు. స్వామివారి జీవసమాధిని గంధం నిర్వహించారు. వందలాది మంది భక్తులు తమ కొర్కెలను తీర్చాలని భక్తులు స్వామికి ఇష్టమైన ఇసుకను ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లతో సమర్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ గోనెగండ్ల సీఐ చంద్రబాబు, పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

# పది, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లను, ఎస్పీలను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. సమస్యాత్మక, సున్నితమైన


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జెసి, అధికారులు

కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్య, ట్రాన్స్‌పోర్ట్ తదితర శాఖలతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని, విద్యార్థులు ఇన్విజిలేటర్లు ఎవరూ కూడా స్మార్ట్ వాచీలు లేదా సెల్‌ఫోన్లను పరీక్ష కేంద్రాలలోకి తీసుకురాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు భవనాల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జెసి నూరుల్ ఖమర్ మాట్లాడుతూ పది, ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించి పకడ్బందీగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమాలను సక్రమంగా అమలు చేసి ప్రజల్లో సానుకూల స్పందన వచ్చేలా చర్యలు తీసుకోవాలని జెసి అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఈఓ సుధాకర్, ఆర్‌ఐఓ లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో బ్రాహ్మణ కార్పొరేషన్ కు రూ.500 కోట్లు కేటాయించాలి


కె.పి.వి.సుబ్బారావు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** బ్రాహ్మణ సంక్షేమం కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ లో బ్రాహ్మణ కార్పొరేషన్ కు రూ. 500 కోట్లు కేటాయించాలని బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.పి.వి.సుబ్బారావు శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరం బడ్జెట్‌లో పాలకమండలి లేకపోయిన రూ. 345 కోట్లు కేటాయించారని ప్రస్తుతం పాలక మండలి ఉన్నందువలన రూ. 500 కోట్లు కేటాయించాలని కోరారు. గతములో మాదిరిగా కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ ఋణాలు, గరుడ పథకం మంజూరు చేయాలనిఆయన ప్రభుత్వాన్ని కోరారు. బ్రాహ్మణులకు ఆర్థిక సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అలాగే కార్పొరేషన్ బిసి శాఖ నుశీడి దేవాదాయ శాఖకు మార్చాలని పేర్కొన్నారు. పాలక మండలి కూడ వెంటనే ముఖ్యమంత్రిని కలిసి ఈ విషయంపై ఒక వినతి ఇవ్వాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వంపై బ్రాహ్మణులు చాలా ఆశలు పెట్టుకొన్నారని ధూపదీప నైవేద్యం తో పాటు దీని పైన కూడా దృష్టి పెట్టాలన్నారు. గతములో కార్పొరేషన్ ద్వారా పెన్షన్ ఇచ్చేవారని దానిని కూడా అమలు చేయాలని ఆయన కోరారు.

# ప్రతి కార్యకర్త మై టీడీపీ యాప్ ను వినియోగించాలి

**-వార్డు, గ్రామ కమిటీలతో సమీక్షా**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త మై టీడీపీ యాప్ ను ఉపయోగించి ప్రజల్లో బలంగా వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీడీపీ పట్టణ అధ్యక్షుడు మాచాని మహేష్, మూడు మండలాల కన్వీనర్లు కేటీ వెంకటేష్, ఖాసీం వలి, తిరుపతయ్య నాయుడులు, మై టీడీపీ వినయ్ లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బీవీఎ. జయ నాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కుర్ని కళ్యాణ మండపంలో వార్డు, గ్రామ కమిటీల కార్యకర్తలతో మై టీడీపీ యాప్ గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సంబంధించిన, కూటమి ప్రభుత్వ చేసే ప్రతి కార్యక్రమాల గురించి ప్రతి అప్డేట్ ను మీరు పొందవచ్చు అన్నారు. పార్టీ కొరకు మీరు చేసే ప్రతి పని, సోషల్ మీడియాద్వారా గ్రౌండ్ లెవెల్ మీఆక్టివిటీస్ అన్ని ఈ యాప్ ద్వారా అధిష్టానానికి తెలుస్తుందన్నారు. కావున ప్రతి కార్యకర్త, తెలుగు దేశం పార్టీ మద్దతు దారులు మై టీడీపీ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటు బడుల్లో 25 శాతం ఉచిత సీట్లు: డీఈఓ జనార్ధన్ రెడ్డి



**నంద్యాల టౌన్,మేజర్‌న్యూస్ :** విద్యాహక్కుచట్టంప్రకారం జిల్లాలోని అన్ని ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం ఉచిత సీట్లు కేటాయించాలని డీఈఓ పి.జనార్దన్ రెడ్డి ఆదేశించారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిషెడ్యూల్ విడుదల చేశారు. అన్ని యాజమాన్యాల ప్రైవేటు పాఠశాలలు ఈ నెల 16లోపు cse.ap.gov.in పోర్టల్‌లో నమోదుచేసుకోవాలనిలేనిపక్షంలోకఠినచర్యలు తప్పవన్నారు. అర్హులైన పేద విద్యార్థులు ఈ నెల 20 నుంచి మార్చి 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 5 ఏళ్లు నిండి ఉండాలి (ఐబి/ సీబీఎస్ఈ వారికి 02.04.20 - 31.03.21 మధ్య, స్టేట్ సిలబస్ వారికి 02.06.20 -31.05.21 మధ్య జన్మించి ఉండాలన్నారు. సచివాలయాలు, ఎం ఆర్సీలు లేదా పాఠశాలల్లో దరఖాస్తు చేయవచ్చన్నారు. మొదటి విడత లాటరీ మార్చి 25 తేదీరెండో విడతలాటరీ ఏప్రిల్ 12 తేదీ ఉంటుందన్నారు. ఆధార్, రేషన్ కార్డు/చిరునామా ధృవీకరణ, వయస్సుధృవీకరణపత్రాలు. సహాయానికి18004258599(టోల్‌ఫ్రీ) సంప్రదించాలన్నారు.

# ఆధ్యాత్మికం..అహ్లాదకరం యాగంటి క్షేత్రం

**-నానాటికి పెరుగుతున్న నంది**
**-కాకులు కానరాని క్షేత్రం**
**-ఎకశిలలో ఉమామహేశ్వరులు**


ఆలయగోపురం

**బనగానపల్లె మేజర్ న్యూస్:** బనగానపల్లె పట్టణానికి అతి సమీపంలో వెలిసిన ప్రసిద్ధ ప్రముఖ పుణ్యక్షేత్రం యాగంటి క్షేత్రం ఎర్రమల్ల కొండల్లో వెలిసిన ఈ క్షేత్రం ప్రకృతి సౌందర్యం, అందచెందాలతో భక్తులను ఎంతో ఉల్లాసాన్ని అందిస్తుందనడంలో ఎలా ంటి సందేహాలు లేవు జిల్లాలో ప్రాముఖ్యత సంతరించుకున్న శైవ క్షేత్రంగా బాసిల్లు తుంది. ఎత్తైన పర్వత సానువులు మధ్య చు ట్టూ పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం , సేలయేటి గలగలమధ్య ముక్కంటి పరమేశ్వరుడు విగ్రహ రూపం వెలిసి శైవ క్షేత్రంగా ఈ యాగంటి నిత్యం వందలాది మంది భక్తులు క్షేత్రాన్ని దర్శించుకుంటారు. ఆధునికత పొందుతున్న క్షేత్రాలమాదిరి కాకుం డా ఎంతో ప్రశాంతత ఆహ్లాదకరమైన వాతావరణానికి మారుపేరుగా నిలిచింది యాగంటి క్షేత్రం శ్రీ ఉమామహేశ్వరులు లింగం ఆకృతి లో కాకుండా విగ్రహ రూపంలో ఉండటం ఇక్కడ యొక్క ప్రత్యేకత చరిత్రకందని కాలంలో ఎవరో యోగికి దైవ సాక్షాత్కారం అయినప్పుడు నేను గంటిని అని పలుకగా అంటే నేను చూచితిని అనగా కాలక్రమేనా యేగంటి మారి ఇప్పుడు యాగంటిగా స్థిరప డి ఉంది అని పురాణాలు చెబుతున్నారు. నిర్మల జలధార ఎక్కడ ప్రవహిస్తూ నిరంత రం ఇక్కడ ఉన్న రెండు కోనేరులు నిండుగా ఉండును. యాగంటి నందు వెంకటేశ్వర, ఈశ్వర, కుమారస్వామి గవిలో ఉండటం ముఖ్య విశేషం వెంకటే శ్వర స్వామి గవిలో భూమార్గం ఉందని పెద్దలు చెబుతారు. యాత్రికులు ఈ భూమార్గం ద్వార ప్రయాణించాలని చూసినా చీకటిగా ఉండటం వల్ల వెల్లలేక వెనక్కి తిరిగి వస్తుం టారు. యాగంటి ప్రాముఖ్యత గురించి తెలుసుకొనేందుకు ఇక్కడ ఉన్న శాసనాల ప్రకారం విజయ నగర రాజులు నిర్మించినట్లు తెలుస్తుంది.


యాగంటి ఉమామహేశ్వరులు

**స్థల ప్రాశస్యం:** ఎర్రమల్ల పర్వత శ్రేణుల కొందరు బోయలు కుందేళ్లను వేటాడుతుం డగా ఒక్కపొదలో దూరిన కుందేలు అదృష్య మైందని పొదలు తొలగించి చూడగా అక్కడ ఉమామహేశ్వరుని ప్రతిమ కనిపించడంతో అక్కడే బోయలు ఆలయ నిర్మాణం చేసినట్లు స్థల పురాణాల్లో ఉంది. ఈ ప్రాంతంలో అగశ్య మహాముని యాగం టిస్వామిని సేవించినట్లు పురాణాలలో ఉంది. కాలజ్ఞాన తత్త్వవేత్త శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారు కూడా ఈ క్షేత్రం ఉమామహే శ్వరులను సేవిస్తూ శంకర గృహాల లో కాల జ్ఞానాన్ని లిఖించినట్లు ఆధార లు ఉన్నారు. యాగం టి పుష్కరినిలోకి నంది నోటి నుండి నీరు ఎల్ల వేళల ప్రవహించడం ఇక్కడి విషే సం ఈ పుష్కరిని లో స్నానం ఆచరిస్తే పాపాలు హరించి పుణ్యం కలుగుతుందిని నమ్మకం, యాగంలో క్షేత్రంలో ప్రతి ఏటా శివరాత్రి, కార్తీకమాస ఉత్సవాలకు కర్నూలు జిల్లానుండే గాక ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తుంటారు. స్వామికి ఎదురుగా ఆలయ ప్రాంగణంలో ఉన్న బసవన్న పెరుగుతున్నట్లు చెబుతారు. ఆలయ నిర్మాణం శిల్పకళా నైపుణ్యం పలు ఆశ్చర్యాలకు గురి చేస్తూ కోనేటి స్నానం భక్తులను ఆనందసాగరంలో ముంచెత్తుతా యి. యాగంటి పుణ్యక్షేత్రం సమీపంలోని కొండ గుహలు సహజసిద్ధంగా ఏర్పడ్డాయి. ఇంతటి పరమ పవిత్రమైన క్షేత్రం నందు సుమారు 350అడుగుల ఎత్తులో గల ఆకాశదీపాన్ని వెలిగించడం భక్తి పూర్వక సహజ కృత్యం యాగం టి శిఖర జ్వాల పరమ పవిత్రం మాటల్లో చెప్పని అనుభూతి ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో అర్చకులుగా ఉన్న చెన్నయ్య ఎత్తైన శిఖరంపై ఉన్న ఆకాశదీపాన్ని వెలిగించి సాహకృత్యం అర్చకులదే శివరాత్రి, కార్తీక మాసాలలో తమ


అంతకంతకు పెరుగుతున్న నందివిగ్రహం


ఆకాశదీపం

కోరికలను తీర్చుకునేందు కు జ్యోతి రూపంలో దీపాలను వెలిగించడం పరిపాటి దీపం జ్యోతి పరబ్రహ్మ అనడం ఆనవాయి తీగా జరిగిందని ఆకాశదీప విశిష్టతను అర్చకులు తెలిపారు. అదే విధంగా పూర్వం అగశ్యముని యాగంటి క్షేత్రం నందు తపస్సు చేసుకుంటు ఉండగా రాకాసుడు అనే రాక్షసుడు వచ్చి (కాకి) కావుకావు అని అరవడం వలన అగశ్య మహాముని తపస్సు కు భంగం వాటిల్లడం తో కోపోద్రుకుడైన కాకాసురిడికి శాపం వశిగను ఆనాటి శాపం చేతనే నేటి వరకు యాగంటి క్షేత్ర పరిసర ప్రాంతాలలో కాకి (శనీశ్వరుడికి ప్రవేశం లేదని) అర్చకులు తెలిపారు. ఆకాశదీపాన్ని వెలిగిస్తే సకల శనిదోషాలు తొలగిపోయి సకల శుభాలు కలుగుతాయని అర్చకులు తెలిపారు. యాగంటి క్షేత్రం తరలివచ్చే భక్తుల కోసం శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్న దాన సత్రం, ఆర్యవైశ్య అన్న సత్రం, రెడ్ల సత్రం, బ్రాహ్మణ సత్రాలలో భక్తులకు నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు.


కోనేరు( పెద్ద పుష్కరిణి)

# వైద్యా పరికారులు పంపిణీ



వైద్యా పరికరాలను అందిస్తున్న ఎస్‌బిఐ బ్యాంక్ అధికారులు

**హొళగుంద,మేజర్‌న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎస్‌బిఐ బ్యాంక్ అధికారులు శుక్రవారం వైద్యాపరికారలను పంపిణి చేశారు.పాన్ ఇండియా సిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి,ఆవేర్ గ్రూప్‌తో కలిసి మౌళిక సదుపాయాలు,వైద్యా పరికరాలు మెరగు పరచి గ్రామీణులకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందుబాటులోకి తెచ్చారు.హొళగుందతో పాటు గజ్జహళ్లి ఆరోగ్య కేంద్రానికి కూడా పరికరాలను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ మహేశ్‌కుమార్‌యాదవ్,ఆరోగ్య కేంద్ర డాక్టర్ న్యూటన్,బింధుమాధవి,ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆవేర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జూనియర్ కళాశాల వార్షికోత్సవం


సరస్వతిమాతకు పూజలను జరపుతున్న దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కళాశాల వార్షికోత్సవం, సరస్వతి పూజా, సీనియర్ విద్యార్థుల విడ్కోలు (ఫేరవల్ డే) కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ,అధ్యాపకులు సరస్వతి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.కార్యక్రమంలో విద్యార్థుల ఆటలపోటీలు విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమాలను చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఆధ్యాపకులు,వక్తులు మాట్లాడుతు విద్యార్థులు చక్కగా చదువుకుని పబ్లీక్ పరీక్షలను రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులై కళాశాలకు,కనిపెంచిన తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకు రావాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆలూరు కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి,కామర్స్ ఆలూరు ఆధ్యాపకులు శశికుమార్,కళాశాల డెవలఫ్‌మెంట్ కమిటీ సభ్యులు పంపనగౌడ,చిన్నహ్యట శేషగిరి,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# శివాలయాలు ముస్తాబు


రూపాల సంగమేశ్వర స్వామి దేవాలయం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** మహా శివరాత్రి పర్వదిన వేడుకలకు శివాలయాలు ముస్తాబవుతున్నాయి. నగర శివారులో ఉన్న జగన్నాథగట్టుపై ఉన్న రూపాల సంగమేశ్వర స్వామి దేవాలయం, పాత బస్టాండ్‌లో ఉన్న నగరేశ్వర స్వామి దేవాలయం, సప్తగిరినగర్‌లో ఉన్న కైలాసనాథ దేవాలయం, దేవనగర్‌లో ఉన్న శివాలయం, అశోక్ నగర్‌లో ఉన్న శివాలయంలో, మాధవనగర్‌లో ఉన్న శివ రామాలయం, బళ్లారి చౌరస్తాలోని వీరాంజనేయస్వామి దేవాలయం, స్వామి రెడ్డి నగర్‌లో ఉన్న శివాలయాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మహా శివరాత్రి పర్వదినం రోజున పరమేశ్వరుడిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు వస్తుండడంతో దేవాలయాల వద్ద ఆలయ కమిటీ వారు చలువ పందిళ్లు, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. మాఘమాసం శుక్ల త్రయోదశి రోజున మహా శివరాత్రి పర్వదిన వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. శివరాత్రి పండుగ రోజు పరమేశ్వరుడికి పంచామృతాభిషేకాలు, మహాన్యాస రుద్రాభిషేకాలు చేయనున్నారు. ఓం నమఃశివాయా, శివాయనమః అనే పంచాక్షరి మంత్రాలతో ఆలయాలు మారుమ్రోగనున్నాయి. ఆదివారం రాత్రి తరువాత పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. బిల్వ పత్రాలు, మల్లెపూలు, పట్టువస్త్రాలతో అలంకరణలు చేయనున్నారు.



జగన్నాథగట్టుపై చలువ పందిళ్లు వేస్తున్న దృశ్యం... బారికేడ్లు ఏర్పాటు చేసిన దృశ్యం

# రకదానం


రక్తదానం చేస్తున్న చల్లా మధు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా ఎపియుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు సన్య టివి రిపోర్టర్ చల్లా మధు రక్తదానం చేశారు. నంద్యాల పట్టణంలోని లైఫ్ ఆసుపత్రిలోని గర్భిణీకి అత్యసరంగా రక్తం అవసరం కావడంతో కుటుంబ సభ్యులు దాతలను సంప్రదించారు. చల్లా మధు రక్తదానం చేశారు. ఇప్పటికే 26సార్లు రక్తదానం చేశారు. చల్లా మధు మాట్లాడుతూ రక్తదానంపై అపోహలను విడనాడాలన్నారు. యువత రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. చల్లా మధును ఎపియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధు, ఉస్మాన్‌బాష, ఎలక్ట్రానిక్ మీడియ అధ్యక్షులు చలంబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యామ్‌సుందర్‌లాల్‌తోపాటు సీనియర్, జూనియర్ పాత్రికేయులు అభినందించారు.

# కార్పొరేట్లకు దీటుగా విద్యలో రాణించాలి

- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సి. సుంకన్న
- ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల 52వ వార్షికోత్సవ వేడుకలు


క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థలు విద్యలో రాణించాలని ఆత్మకూరు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సి. సుంకన్న పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని పాతబస్టాండులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 52వ వార్షికోత్సవ వేడుకలను ప్రిన్సిపల్ సుంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సి. సుంకన్న మాట్లాడుతూ ఎంతో మందిని విద్యావంతులను చేసి సమాజంలో ఉన్నత స్థాయిలో నిలిపిన ఘనత మన కళాశాలకు ఉందన్నారు. అర్హత, అనుభం కలిగిన అధ్యాపకులతో విద్యనందిస్తు 52 సంవత్సరాలుగా ఎంతోమంది మేధావులను తయారు చేసిన ఈ కళాశాలలో చదువుతున్న మీరంత ఎంతో అదృష్టవంతులని పేర్కొన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి కళాశాల పేరు మారుమ్రోగేలా పరీల్లో సత్తాచాటాలని కోరారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిషత్‌ను సొంత చేసుకోవచ్చని సూచించారు. అనంతరం స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు, టిడిపి యువ నాయకులు, సీనియర్ క్రీడాకారుడు పస్పిల్ మున్నా మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలు అంటే నిర్లక్ష్యం, విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందదనే అనుకునే సమాజానికి ఉన్న అపోహను తొలగించేలా కళాశాల అభివృద్ది ప్రిన్సిపల్ సుంకన్న ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో అధ్యాపకుల సమన్వయంతో ఎంతో మంది క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయికి చేర్చారని గుర్తు చేశారు. మున్సిపల్ ఇన్చార్జి కమీషర్ ఓబులేసు, కొత్తపల్లి ఇన్చార్జి ఎంఇఓ, రిటైర్డ్ పిడి శివలక్ష్మిరెడ్డి, ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ పాండురంగ నాయక్, కళాశాల అధ్యాపకులు, స్పోర్ట్స్‌క్లబ్ అధ్యక్షులు పస్పిల్ మున్నా, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ కు అభినందనలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల 52వ వార్షకోత్సాన్ని పురస్కరించు కొని నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో అధ్యాపకులు సుజాత, నరేష్, జయకృష్ణ, రవికుమార్, బ్రహ్మానందం, సుధాకర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కాశి..
# శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానం

- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన భోగేశ్వర ఆలయం



**గడివేముల ,మేజర్ న్యూస్ :** దక్షిణ కాశిగా పేరుందిన శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానం గడివేముల మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపాన ఎర్ర కనుమ కొండలలో వెలిచి యున్నది. పవిత్రమైన ఈ క్షేత్రంలో ఐదు కోనేరులు కలవు ఈ కోనేరులలో భక్తులు స్నానమాచరించి భోగేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తే ఈ క్షేత్రంలో ఎంతో మహిమ ఉందని భక్తుల నమ్మకం.. కాశీలో తప్ప మరో క్షేత్రంలో లేని కైలాశభైరవుడు భోగేశ్వరంలో ఉన్నందువల్ల ఈ క్షేత్రానికి దక్షిణ కాశీగా పిలుస్తారు.

**నేటి నుండి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు :** మహాశివరాత్రి సందర్భంగా నేటి నుంచి 18 వరకు శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానం నందు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ చైర్మన్ కంది శ్రీనివాసులు తెలిపారు. 14వ తేదీన గడిగరేవుల గ్రామంలో ఉత్సవమూర్తుల వర ప్రయాణం, 15వ తేదీ న స్వామివారి ఆలయ ప్రవేశం, నంది వాహన, పుణ్యావాచనం, ధ్వజరోహణం, రాత్రి నంది వాహనోత్సవం, స్వామివార్ల తిరుమంజనం,అభిషేకాలు, నైవేద్య సమర్పణ, ఉదయం స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించబడును, 17న రథోత్సవం, 18వ తేదీ నాకబలి, వసంతోత్సవంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. 18వ తేదీ సాయంత్రం గడిగరేవుల గ్రామంలో స్వామి, అమ్మవారి విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహిస్తారు. అని ఆలయ అర్చకులు శ్యాం సుందర్ శర్మ, గిరిధ శర్మ తెలిపారు.

**భక్తులకు అగ్ని సౌకర్యాలు ఏర్పాటు చేశాం..ఆలయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు నంద్యాల మరియు నందికొట్కూరు డిపోకు చెందిన బస్సులను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని తెలిపారు. వచ్చే భక్తులకు ఉచితంగా కాశిరెడ్డి నాయన, ఆర్యవైశ్య, వీరశైవ, రెడ్డి, ఇతర అన్నదాన సత్రంలలో ఉచితంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తుల వినోదం కొరకు 15, 16 తేదీలలో సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఆలయ అధికారి తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తుల కొరకు ఇటువంటి ఇబ్బంది కలగ కుండా వాహనాలు నిలుపుకోవడానికి ఏర్పాటు చేశామని పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశామన్నారు. భక్తులు ఇబ్బంది కలగ కుండా మౌలిక సదుపాయాలను మరియు త్రాగునీరు సౌకర్యం వైద్య సేవలు ఏర్పాటు చేశామన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎద్దుల బల ప్రదర్శన పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ కంది శ్రీనివాసులు తెలిపారు.

## లక్ష్మీనరసింహస్వామి విగ్రహం ఊరేగింపు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని చంద్రపల్లె గ్రామంలో గ్రామ పొలిమేర నందు వెలసిన శ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో గురువారం లక్ష్మీనారాయణయాదవ్‌, ఆయన ధర్మపత్ని, మాజీ సర్పంచ్‌ జయసుధ, గ్రామ ప్రజలు, గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఊరేగింపు కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణయాదవ్‌, ఆయన భార్య జయసుధలు స్వామి వారి పల్లకిసేవలో పాల్గొన్నారు.


స్వామి వారి పల్లకి మోస్తున్న లక్ష్మీనారాయణయాదవ్‌ దంపతులు

## డోన్‌లో పాలిసెట్‌–2026 నిర్వహణ

**డోన్‌రూరల్‌, మేజర్‌న్యూస్‌:** పాలిసెట్‌–2026 పరీక్షను ఈ సంవత్సరం డోన్‌లోని పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తున్న సందర్భంగా పట్టణంలోని పలు కేంద్రాలను కోఆర్డినేటర్‌ ప్రిన్సిపాల్‌ ఎంవివిఎస్‌ఎస్‌ఎన్‌.ప్రసాద్‌ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జడ్పిహె చ్‌ఎస్‌ (బాలికలు), జడ్పిహెచ్‌ఎస్‌(పాతపేట), జడ్పిహెచ్‌ఎస్‌(కొత్తపేట), జడ్పిహెచ్‌ ఎస్‌ (నెహ్రూనగర్‌కాలనీ) పాఠశాలలను సందర్శించి, అక్కడ ఉన్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏడాది డోన్‌ విద్యార్థులు నంద్యాల, కర్నూలు నగరాలకు వెళ్ళి పరీక్ష వ్రాసేవారని, విద్యార్థులు సమస్యలు ఎదు ర్కున్నారని, అందువలనే వారి సౌకర్యం కోసం డోన్‌ పట్టణంలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వెయ్యి మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవ్వొచ్చని భావిస్తూ ఏర్పాట్లు చేస్తున్నట్లు కోఆర్డినేటర్‌ ప్రిన్సిపాల్‌ ఎంవివిఎస్‌ఎస్‌ఎన్‌.ప్రసాద్‌ తెలిపారు. కేంద్రాల ను పరిశీలించిన వారిలో రామ్‌ప్రసాద్‌, రామాంజినేయులు, శ్రీనివాసులుగౌడ్‌, మధుబాబులు ఉన్నారు.

## రైతుభరోసా కేంద్రం తలుపులు, కిటికీలు ధ్వంసం

**డోన్‌రూరల్‌, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని ధర్మారం గ్రామ రైతు భరోసా కేంద్రం తలుపులు, కిటికీలు గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. రైతుల అవసరాల కోసం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఆర్‌బికేలను నిరుపయోగంగా ఉంచడం వలన మందుబాబులకు, ఆకతాయిలకు అడ్డగా మారుతున్నాయన్న ఆరోపణలున్నాయి. ఊరికి దూరంగా ఉండడం వలన కార్యకలాపాలన్నీ సచివాలయం నుంచే నిర్వర్తిస్తున్నారు. ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డిని వివరణ కోరగా పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.


తలుపులను ధ్వంసంచేసిన దుండగులు

## డ్రోన్‌ ద్వారా వ్యవసాయ పిచికారీ పరిశీలన

**నంద్యాల కల్చరల్‌, మేజర్‌న్యూస్‌ :**నంద్యాల మండలంలోని మునగాల గ్రామంలో డ్రోన్‌ ఆప్‌ ద్వారా బుకింగ్‌ చేసుకుని పిచికారి చేస్తున్న పొలాన్ని మండల వ్యవసాయా ధికారి ప్రసాద్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న డ్రోన్‌ ఆప్‌ ను రైతులు మొబైల్‌ ఫోన్‌లో డౌన్‌లోడ్‌ చేసుకుని సమీపంలోని సర్వీసు ప్రొవైడర్‌ను ఎంపిక చేసుకుని వారికి అవసరమైన తేదీలో కావాల్సిన సమయంన ఎన్నుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.


పిచికారీ చేస్తున్న పొలాన్ని పరిశీలిస్తున్న ఏఓ

## ఎంబీఏ విద్యార్థులకు అవగాహన సదస్సు

**నంద్యాల కల్చరల్‌, మేజర్‌న్యూస్‌ :**శాంతిరామ్‌ ఇంజనీరింగ్‌ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులకు ఫైనాన్సియల్‌ విస్‌డం ఫర్‌ ఫ్యూచర్‌ బిజినెస్‌ లీడ ర్స్‌ అనే అంశంపై రెండు రోజులు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమం ఆదిత్య బిర్లా ఫౌండేషన్‌, ఎన్‌ఐఎస్‌ఎం అసోసి యేషన్‌తో నిర్వహించబడింది. డాక్టర్‌ మూర్తి ప్రధాన అతిథిగా వ్యవహరించారు. పెట్టుబడి అంటే ఏమిటి ఎక్కడ పెట్టుబడి పెట్టాలి పెట్టుబడి ఉన్నప్పుడు పరిగణించవలసిన అంశాలు ఏమిటి పెట్టుబడిలో నష్టాలు ఏమిటి తదితర విషయాలను వివరించారు. విభాగాధిపతి నీరజరాణి మాట్లాడుతూ ఈవర్క్‌షాప్‌ ఆర్థిక జ్ఞానాన్ని పెంపొందించడంలో పెట్టుబడులపై అవగాహనలో దోహదపడిందని తెలిపారు.


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## సిహెచ్‌సి వైద్యుల బదిలీ

**వెలుగోడు, మేజర్‌న్యూస్‌ :** వెలుగోడు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఇద్దరు వైద్యులు బదిలీ అయినట్లు మెడికల్‌ ఆఫీసర్‌ అమూల్య తెలిపారు. ఈ ఆసుపత్రిలో పని చేస్తున్న డా.ఇక్రం ఆలీ ఖాన్‌కు పదోన్నతి లభించింది. ఈయన విశాఖపట్నం డిసిహెచ్‌కు వెళ్తున్నారు. డా. ప్రదీప్‌ తిరుపతి పిజినలర్‌ మెడిసిన్‌ సీటు వచ్చినట్లు తెలిపారు. వీరు ఇద్దరు బదిలీపై వెళ్తున్నందు వల్ల మంచి సేవలు చేసేవారు వెళ్ళడం బాధాకరమన్నారు. ఈ ఆసుపత్రికి ప్రధాన వైద్యులు వెళ్తున్నారని సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు. వీరు చేసిన సేవలను కొనియాడారు.


డాక్టర్లను సన్మానిస్తున్న దృశ్యం

# సమన్వయంతో పనిచేయాలి

◆ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్‌, మేజర్‌న్యూస్‌:** రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి ప్రతి టిడిపి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్‌ విత్తనాభివృద్ధి కార్పొరేషన్‌ చైర్మన్‌ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం నందు నిర్వహించిన పార్లమెంట్‌ పార్టీ కమిటీ విధులు, బాధ్యతలు, క్యాడర్‌ నిర్వహణ, నాయకుడు లక్షణాల పై పార్లమెంట్‌ పార్టీ కమిటీ సభ్యులకు నిర్వహించిన శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి పాల్గొని బూత్‌ మేనేజ్‌మెంట్‌ బలోపేతంపై, దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి బూత్‌ స్థాయిలో క్రమబద్ధమైన వ్యవస్థ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్ళే బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.


దిశా నిర్దేశం చేస్తున్న ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

## ఉచిత దంత వైద్య శిబిరం

**నంద్యాల కల్చరల్‌, మేజర్‌న్యూస్‌ :** నంద్యాల పట్టణంలోని జేవిఆర్‌ నగర్‌ హౌసింగ్‌ బోర్డు కో ఆపరేటివ్‌ ఫంక్షన్‌ హాల్‌లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని రమణి దంత వైద్యశాల సౌజన్యంతో నిర్వహించారు. ఈశిబిరంలో డాక్టర్‌ గురుప్రసాద్‌, డాక్టర్‌ సుజా, డాక్టర్‌ కావ్యలు వైద్య సేవలు అందించారు. ఉచిత వైద్య శిబిరంకు వచ్చిన రోగులకు వైద్యులు దంత పరిశీలన చేసి వారికి ఉన్న సమస్యలు పరిష్కరించారు. అవసరమైన వారికి ఆపరేషన్‌కు 20శాతం డిస్కౌంట్‌ ఇస్తామని పేర్కొన్నారు. ఈఉచిత శిబిరంలో సొసైటీ అధ్యక్షులు నారాయణ, ఉపాధ్యక్షులు రామయ్య, కార్యదర్శి కరిముల్లా, డైరెక్టర్లు చంద్రశేఖర్‌ తదితరులు పాల్గొన్నారు.


దంత పరీక్షలు చేస్తున్న వైద్యులు

## మెస్సీయా రాజ్యసువార్త కూడికలు

**నంద్యాల కల్చరల్‌, మేజర్‌న్యూస్‌ :** నంద్యాల పట్ట ణంలోని వైఎస్సార్‌ నగర్‌ కరుణామయ పాఠశాల మెయిన్‌ రోడ్డు వద్ద మూడు రోజుల పాటు నిర్వహించిన మెస్సీయా రాజ్య సువార్త కూడికలు గురువారం రాత్రితో ముగిశాయి ఈ ముగింపు వేడుకలకు టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్‌ఎండి ఫయాజ్‌ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎన్‌ఎండి ఫయాజ్‌ మాట్లాడుతూ సమాజంలో శాంతి, సమానత్వం నెలకొల్పడానికి ఇలాంటి ఆధ్యాత్మిక సభలు ఎంతో దోహదపడతాయన్నారు. సువార్త కూడికలకు పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాస్టర్‌ డ్యానీ, పాల్‌ జోసెఫ్‌, తాటికొండ బుగ్గరాముడు, మహేష్‌బాబు, జైలాన్‌, శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్‌ఎండి ఫయాజ్‌

## ప్రశాంతంగా బార్‌ కౌన్సిల్‌ ఎన్నికలు

◆ 25 ఏళ్ళ తర్వాత నంద్యాల అభ్యర్థి పోటీ
◆ 95 శాతం ఓటు హక్కు వినియోగం

**నంద్యాల అర్బన్‌, మేజర్‌ న్యూస్‌ :** రాష్ట్ర బార్‌ కౌన్సిల్‌ ఎన్నికలు నంద్యాలలో ప్రశాంతంగా ముగిశాయి. 25 ఏళ్ళ తర్వాత నంద్యాల నుంచి సీనియర్‌ న్యాయవాది విజయశేఖర్‌రెడ్డి కౌన్సిల్‌ సభ్యులుగా పోటీ చేశారు. నంద్యాలలో 446 మంది న్యాయవాద ఓటర్లుగాను 419 మంది ఓటు హక్కు వినియోగించుకు న్నారు. నంద్యాల జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు హుసేన్‌ బాష ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. నంద్యాల కోర్టు కాంప్లెక్స్‌లోని న్యాయవాద సంఘం కార్యాలయంలో పోలింగ్‌ జరిగింది. 1999వ సంవత్సరంలో నంద్యాలకు చెందిన న్యాయవాది పివి సుబ్బారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ బార్‌ కౌన్సిల్‌కు పోటీ చేశారు. తాజాగా 2026లో విజయశేఖర్‌రెడ్డి పోటీ చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో సహకరించిన న్యాయవాదులకు అభ్యర్థులతోపాటు అధ్యక్షులు హుసేన్‌ బాష కృతజ్ఞతలు తెలిపారు.


నంద్యాల నుంచి పోటీ చేసిన సీనియర్‌ న్యాయవాది విజయశేఖర్‌రెడ్డి


ఓటు హక్కు వినియోగించుకున్న యువన్యాయవాది చెన్నకేశవరాజ్‌

# విద్యార్థులకు ఉపయుక్తంగా శాస్త్రవేత్తల మార్గదర్శనం

**కర్నూలు స్పోర్ట్స్‌, మేజర్‌న్యూస్‌ :** అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు గడించిన శాస్త్రవేత్తల మార్గదర్శనం రాయల సీమ విశ్వ విద్యాలయ విద్యార్థులకు ఎంతగా నో ఉపయుక్తంగా ఉంటుందని వైస్‌ చాన్స్‌లర్‌ ఆచార్య వెంకట బసవరావు హర్షం వ్యక్తం చేశారు. ఫిజిక్స్‌ డిపార్ట్‌మెంట్‌ ఆధ్వర్యంలో శుక్రవారం యూనివర్సిటీ సెనేట్‌ హాలులో భౌతిక, రసాయన శాస్త్రాల్లో అభివృద్ధి, పరిశోధనావకాశాలపై ఒకరోజు జాతీయ సదస్సును జ్యోతి ప్రజ్వలనతో ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఇండియన్‌ ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ సైన్సెస్‌ బెంగళూరుకు చెందిన ఆచార్యులు, శాస్త్రవేత్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపా రు. ఈ సందర్భంగా ఆచార్య వి వెంకట బసవరావు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో వర్సిటీలో ఇలాంటి స్ఫూర్తివంతమైన కార్యక్రమాల నిర్వహణకు రూపకల్పన చేస్తున్నట్లు ఆయన వివరించారు. నూతన విద్యావిధానం 2020ని అనుసరించి బోధన, పరిశోధనల్లో వివిధ విభాగాల మధ్య సమన్వయం సాధించాల్సిన అవసరముందని అభిప్రాయ పడ్డారు. ఫిజిక్స్‌ విభాగ అధ్యక్షులు ఆచార్య సివి కృష్ణారెడ్డి జాతీయ సదస్సు లక్ష్యాలను వివరించారు. ఆచార్య కెఎస్‌ ప్రసాద్‌ భౌతిక, రసాయన శాస్త్రాలు ఆధునిక సాంకేతికాభివృద్ధికి ఏ విధంగా దోహదపడుతున్నదీ వివరించారు. మాలిక్యులర్‌ ఎలక్ట్రానిక్స్‌ గురించి ఆచార్య కె వీరభద్రరావు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్‌ ఆచార్య ఎన్‌టికె నాయక్‌, రిజిస్ట్రార్‌ డా.బి విజయ కుమార్‌ నాయుడు, వర్సిటీ కాలేజీ ప్రిన్సిపల్‌ ఆచార్య సి విశ్వనాథ రెడ్డి, ఇంజనీ రింగ్‌ కాలేజ్‌ ప్రిన్సిపల్‌ ఆచార్య పివి సుంద రానంద్‌, ఆచార్య ఆర్‌ భరత్‌ కుమార్‌, అధ్యాపకులు డా. శివ శంకర్‌ యాదవ్‌, డా. రాజశేఖర్‌ తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ సదస్సు ప్రారంభిస్తున్న దృశ్యం

## నంద్యాలకు తరలివెళ్లి ఎస్టీయు నాయకులు


చాగలమర్రి నుండి బయలుదేరుతున్న నాయకులు

**చాగలమర్రి, మేజర్‌న్యూస్‌:** ఎస్టీయు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు చాగలమర్రి మండలం నుంచి ఎస్టీయు నాయకులు రెండవదశ పోరాటంలో భాగంగా నంద్యాలకు తరలివెళ్లారు. ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చాగలమర్రి ఎస్టీయు కార్యాలయం నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులు శివశంకర్, రాష్ట్ర కౌన్సిలర్ సురేషప్ప, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఉస్మాన్‌తోపాటు పలువురు జిల్లా నాయకులు జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ర్యాలీకి తరలి వెళ్లారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గురు చంద్రుడు, సీనియర్ నాయకులు శ్రీనాథ్ రెడ్డి, సుబ్బారావు, రమేష్‌బాబు, స్వామి రెడ్డి, జనార్ధన్ వర్మ, తదితరులు తరలి వెళ్లారు.

## కిసాన్ జాగృతి యాత్రకు సంపూర్ణ మద్దతు


మాట్లాడుతున్న జల్బీర్ సింగ్ జాలేవాలే

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్‌ :** జాతీయ కిసాన్ జాగృతి యాత్రకు కిసాన్ కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎ సూర్యప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆల్‌ఇండియా కిసాన్ శోభ, అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యం లో శుక్రవారం ఎస్‌టియు భవన్‌లో జాతీయ కిసాన్ జాగృతి సభ నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంయుక్త కిసాన్ మోర్చ జాతీయ నాయకుడు జల్బీర్ సింగ్ జాలేవాలే హాజరై మాట్లాడుతూ దేశంలో రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర(ఎంఎస్‌పి)ను చట్టబద్ధత చేయాలని డి మాండ్ చేస్తూ జాగృతి యాత్ర చేపట్టామని అందులో భాగంగా కర్నూలుకు రావడం జరిగిందన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత హామీ ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, డా. వెంకప్ప, ఆనంద్ రాజు, రహీం బాష, రంగస్వామి, తిక్కన్న, బొగ్గుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోహిత్ వేముల చట్టం అమలు చేయాలి



ధర్నా నిర్వహిస్తున్న ఏఐఎస్ఏ నాయకులు

**కర్నూలు జడ్పీ, మేజర్‌న్యూస్‌ :** రోహిత్ వేముల చట్టాన్ని అమలు చేయాలని, యూజీసీ సమానత్వ నిబంధనలపై సుప్రీం కోర్టు విధించిన స్టేను ఎత్తి వేయాలని ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున డిమాండ్ చేశారు. ఐసా దేశవ్యాప్త పిలుపు మేరకు శుక్రవారం రాయలసీమ యూనివర్సిటీ ముందు ఐసా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ విద్యాలయాలు, కళాశాలల్లో కుల ఆధారిత వివక్ష ఇప్పటికీ కొనసాగుతోందని, రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకీ వంటి విద్యార్థులు కుల రక్కసికి బలి కావడం జరిగిందన్నారు. నేటికీ విద్యార్థులు ప్రత్యక్షంగా, పరోక్షంగా కుల వివక్షకు గురవుతూనే ఉన్నారని తెలిపారు. రక్షణ చట్టాలు విభజనకు కాదని, అసమాన పరిస్థితుల్లో సమానత్వం సాధించేందుకేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్, శిరీష, మారుతీస్, సురేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయి


మణియార్ ఖలీల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్‌ :** విద్యార్థుల్లో సైన్స్ ఫెయిర్‌లతోపాటు ఎడ్యుకేషన్ ఫెయిర్‌లు పెంపొందిస్తాయని టీడీపీ రాష్ట్ర నాయకులు ఎన్‌ఎండి ఫయాజ్ అన్నారు. నంద్యాల పట్టణంలోని ఉస్మానియా పాఠశాలలో బ్రెయిన్ బ్లాస్ట్ పేరుతో ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫయాజ్‌తోపాటు మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ మణియార్ ఖలీల్ హాజరయ్యారు. ఫయాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆలోచన శక్తిని పెంపొందించుకొని ప్రతిభను ప్రదర్శించాలన్నారు. ఖలీల్ మాట్లాడుతూ విద్యార్థుల జ్ఞానం తరగతి గదులకు పరిమితం కాకూడదన్నారు. ఇలాంటి విద్యా ప్రదర్శనలు ఆచరణాత్మకమైన జ్ఞానాన్ని పెంపొందిస్తాయన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను తిలకించారు. అందులో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యూనుస్ అహమ్మద్, కరస్పాండెంట్ షేక్ పావలి, ఎటి అబ్దుల్ హాదీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూనిక్ ఐడీ తప్పనిసరి

**పత్తికొండ వ్యవసాయ సంచాలకులు మోహన్‌విజయ్‌కుమార్**


యూనిక్ ఐడి కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న మోహన్‌విజయ్‌కుమార్

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వ్యవసాయ రాయితీ పథకాలు పొందాలంటే రైతులు తప్పనిసరిగా యూనిక్ ఐడిలు కలిగి ఉండాలని పత్తికొండ వ్యవసాయ సంచాలకులు మోహన్‌విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెల్దుర్తి రైతు సేవ కేంద్రంలో రైతుల యూనిక్ ఐడి నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేసి, యూనిక్ ఐడి నమోదు చేసుకోని రైతులకు సమాచారం అందించి త్వరితగతిన నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని రైతు సేవ కేంద్రం సిబ్బందికి ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రాయితీ పథకాలైన పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, రాయితీపై విత్తనా లు, వ్యవసాయ పనిముట్లు, యూరియా, ఇతర ఎరువులు మద్దతు ధరపై పంట దిగుబడుల అమ్మకం, సున్నా వడ్డీ వంటి రాయితీ పథకాలకు రైతు యూనిక్ ఐడి నెంబర్‌ను తప్పనిసరి చేయడం జరిగిందన్నారు. రైతులు యూనిక్ ఐడి నమోదు కొరకు వెళ్ళేటప్పుడు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, ఆధార్‌కార్డుకు అనుసంధానమైన మొబైల్ నెం బర్ తప్పనిసరిగా తీసుకువెళ్ళాలన్నారు. ఇప్పటి వరకు వెల్దుర్తి మండలంలో 80శాతం యూనిక్ ఐడి నమోదు కార్యక్రమం పూర్తి అయిందని, ఫిబ్రవరి 26వ తేదీతో పంట నమోదు కార్యక్రమం ముగుస్తుందని, కావున గడువులోపు పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అక్బర్‌భాషా, వ్యవసాయ విస్తరణాధికారులు మాలినీదేవి, సంధ్యారాణి పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయంపై 108 ఉద్యోగుల హర్షం



థ్యాంక్యూ సి.ఎం సార్ అని ప్లకార్డులు ప్రదర్శిస్తున్న దృశ్యం

**అవుకు, మేజర్‌న్యూస్‌:** ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్‌లో ఉద్యోగులుగా పని చేస్తున్న ఈ.యం.టి మరియు పైలెట్‌లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం అప్పటికే ఉన్న ఉద్యోగి యొక్క జీతంకు అదనంగా ఉద్యోగికి నెలకు 2000 రూపాయలను పెంచడంతోపాటు 5 , 10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్‌డేషన్ చేయవలెనని నిర్ణయించడం ద్వారా వారికి మరింత ఆర్థిక వెసులుబాటును అందించారు. 108 అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలను ఉద్యోగులు అయిన ఈ.యం.టి మరియు పైలెట్లు అందరూ హర్షిస్తున్నారు. ఈ సందర్భంగా మేము చేస్తున్న విధి నిర్వహణలో మరింత మెరుగైన సేవలు ఆపదలో ఉన్న వారికి అందించి ప్రభుత్వానికి మరియు భవ్య కంపెనీ వారికి మంచి పేరును తీసుకువస్తామని తెలిపారు.

## ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలి


గాంధీవిగ్రహం ముందు పుస్తకాలు చదువుతూ నిరసన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్‌ :** రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీఓ 77ను రద్దు చేయా లని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబీర్ బాషా డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టర్ కా ర్యాలయంలో గాంధీ విగ్రహం వద్ద రోడ్డుపై కూర్చుని పుస్తకాలు చదువుతూ నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీ విద్యార్థుల హక్కులను దెబ్బతీస్తూ, ఉన్నత విద్యా వ్యవస్థ ను బలహీనపరుస్తున్న జీఓ 77ను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ జీఓ అమలుతో పీజీ విద్యా ర్థులపై అదనపు ఆర్థిక భారం పడటమే కాకుండా ఉన్నత విద్యా ప్రమాణాలు పడిపోయే ప్రమా దం నెలకొందన్నారు. ఇప్పటికైనా మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ విద్యా రంగాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, నగర అధ్యక్ష, కార్యదర్శులు అభి, నాయకులు వీరాంజనేయులు, రఘు, అనిల్, షాహిద్, వీరేష్, ప్రేమ్, నూర్, విష్ణు, గోవర్ధన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై వేధింపులు అరికట్టాలి


ధర్నా చేస్తున్న ఏపిడబ్ల్యూజేఎఫ్ నాయకులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్‌ :** ఇటీవల కాలంలో జర్నలిస్టులపై వేధింపులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, జర్నలిస్టు లపై వేధింపులు అరికట్టాలని ఏపి వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు గోరంట్లప్ప, ఏపి బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు టీజీ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఏపిడబ్ల్యూజ ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై అధికార పార్టీ టిడిపి నేతల వేధింపులను ఖండిస్తూ కలెక్టరేట్ గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శివశంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రయ్య, హుస్సేన్, చంద్రమోహన్, వినయ్ కుమార్, నాయకులు ఎర్రమల, సునీల్ కుమార్, ప్రతాప్, కుమార్, బాబు, శ్రీనాథ్ రెడ్డి, మధు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.


# కిసాన్ జాగృతి యాత్రకు సంపూర్ణ మద్దత్తు


మాట్లాడుతున్న జల్బీర్ సింగ్ జాలేవాలే

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్‌ :** జాతీయ కిసాన్ జాగృతి యాత్రకు కిసాన్ కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎ సూర్యప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆల్‌ఇండియా కిసాన్ శోభ, అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యం లో శుక్రవారం ఎస్‌టియు భవన్‌లో జాతీయ కిసాన్ జాగృతి సభ నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంయుక్త కిసాన్ మోర్చ జాతీయ నాయకుడు జల్బీర్ సింగ్ జాలేవాలే హాజరై మాట్లాడుతూ దేశంలో రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర(ఎంఎస్‌పి)ను చట్టబద్ధత చేయాలని డి మాండ్ చేస్తూ జాగృతి యాత్ర చేపట్టామని అందులో భాగంగా కర్నూలుకు రావడం జరిగిందన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత హామీ ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, డా. వెంకప్ప, ఆనంద్ రాజు, రహీం బాష, రంగస్వామి, తిక్కన్న, బొగ్గుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



## నంద్యాల పురోగతికి బాటలు



- రూ.102కోట్ల భారీ బడ్జెట్‌కు ఆమోదం
- మంత్రి ఎన్‌ఎండి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణాభివృద్ధి చరిత్ర లో ఒక నూతన అధ్యాయం మొదలైందని మున్సిపాలిటీ ఏర్పడిన 126 ఏళ్ళ చరిత్రలో ఎన్నడు లేని విధంగా పట్టణ సర్వతోముఖా భివృద్ధి కోసం మున్సిపల్ కౌన్సిల్ రూ.102కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆమోదించిందని ఇంతటి భారీ కే టాయింపులపై సర్వ త్రా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ తెలిపారు. నంద్యాల పట్టణ రూపురేఖలు మార్చాలనే సంకల్పంతో తీసుకున్న చొరవ బడ్జెట్‌కు కీలకంగా మారిందని వారి కృషి ఫలితంగానే ప్రభుత్వం నుంచి రూ.100కోట్ల బడ్జెట్ గ్రాంట్ మంజూరైందని ఈ నిధులతో పట్టణంలో మౌళిక సదుపాయాలు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడతాయన్నారు. ఈబడ్జెట్ రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాల అధికారుల పనితీరు ను కౌన్సిల్ అభినందించిందని తెలిపారు నంద్యాలను ఆదర్శ పట్ట ణంగా తీర్చిదిద్దేందుకు వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు.

## మహానంది క్షేత్రంలో చాగంటి పూజలు



చాగంటి దంపతులకు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో ప్రభుత్వ సలహాదారు ప్రముఖ ప్రవచన కర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. శుక్రవారం క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో వేదపండితులు వేదమంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు అభిషేకార్చన పూజలు నిర్వహించారు. వేదపండితులు వేద ఆశీర్వచనములు అందించగా ఈవో శ్రీనివాసరెడ్డి స్వామివారి జ్ఞాపికను అందజేశారు.

## పన్ను వసూళ్లు వేగవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌డీఓ శివారెడ్డి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో వసూలు చేసే అన్ని రకాల పన్నులను ఈ నెల 17వ తేదీ లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిఎల్‌డిఓ శివారెడ్డి ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసు, సచివాలయ సిబ్బందితో శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ వందశాతం పన్నుల వసూళ్ళు చేయాలని ఆదేశించారు. సిటిజన్ ఇకేవైసి, బయోమెట్రిక్ అప్‌డేషన్, జ్ఞాన భూమి పోర్టల్ అంశా ల పై సూచనలు చేశారు. సమావేశంలో ఎంపీడీవో ఉమామహేశ్వ రరావు, డిప్యూటి ఎంపీడీవో నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు దామోదరం జయంతి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించేందు కు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 9గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి నంద్యాల చెక్‌పోస్టు వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం 10.30గంటలకు నంద్యాల చెక్‌పోస్టు వద్ద ఉన్న దామోదరం సంజీవయ్య విగ్రహం వద్ద ప్రత్యేక సమావేశం జరగనుంది. జిల్లాలోని దళిత నాయకులు, ప్రజలు ఈ వేడుకలకు హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించాలని అధికారులు కోరారు. కార్యక్రమం ముగిసిన తర్వాత భోజన సౌకర్యం కల్పించనున్నట్లు జిల్లా ఎస్సీ సాధికారత అధికారి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

# 'పది' ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపరచాలి

- డీఈఓ జనార్ధన్‌రెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపర చాలని జిల్లా విద్యాధికారి జనార్దన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగం గా ప్యాపిలి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో గురువారం జనార్దన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రవేశపె ట్టిందన్నారు. అందులో భాగంగా మండల పరిధిలో ని పిఆర్.పల్లి ఉన్నత పాఠశాల, హుస్సేనాపురం ఉన్నత పాఠశాల, బూరుగల ఉన్నత పాఠశాల, సీతమ్మతాండ ఆశ్రమ పాఠశాల, నేరేడుచెర్ల మోడల్ ప్రాథమిక పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, నేరేడుచెర్ల మోడల్ ప్రాథమిక పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, కస్తూరిబా పాఠశాలలను సంద ర్శించారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రీఫైనల్ పరీక్షలను తనిఖీ చేశారు. అదేవిధంగా ప్రతి



ఉపాధ్యాయుతో మాట్లాడుతున్న డీఈఓ జనార్ధన్‌రెడ్డి

పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతి గురించి, 100శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఏ విధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలో సూచించారు.

**పిఆర్.పల్లె పాఠశాల ఉపాధ్యాయులపై ఆగ్రహం**

మండల పరిధిలోని పిఆర్.పల్లె గ్రామ ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయు లు కాకుండా ఇతర ఉపాధ్యాయులు పార్యాంశాలు విద్యార్థులకు బోధిస్తుండడంతో ఉపాధ్యాయుల మీద డిఈఓ జనార్దన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్యాపిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గత ఏడాది కేవలం 55శాతం మాత్రమే ఉత్తీర్ణత నమోదు కావడం దారుణమని, ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణతశాతం మరోసారి పునరావృతం అయితే ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలు తప్పవని, నెలనెల వేలకు వేలు వేతనాలు తీసుకుంటూ, ఇలాంటి ఉత్తీర్ణత శాతం నమోదు అయితే ఇక ఉపేక్షించేది లేదని డిఈఓ జనార్దన్‌రెడ్డి హెచ్చరించారు.

## మామిడి మొక్కలు అగ్నికి ఆహుతి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని లొద్దిపల్లె గ్రామానికి చెందిన బొగ్గుల రత్నమ్మ తన రెండెకరాల పొలంలో నాటిన మామిడి మొక్కలు అగ్నికి ఆహుతయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 129/ఎలో ఉన్న భూమిలో ఎంతో శ్రమించి మామిడి తోటను అభివృద్ధి చేసేందుకు మొక్కలు నాటానని అయితే గుర్తు తెలియని వ్యక్తులు పొలంలో ఉన్న ఎండిన గడ్డికి నిప్పంటించడంతో మంటలు వ్యాపించి మొత్తం మామిడి మొక్కలు కాలిపోయాయని చెప్పారు. కష్టపడి పెంచుకున్న తోట క్షణాల్లో నాశనం కావడంతో సుమారు రూ. లక్ష మేర నష్టం వాటిల్లిందని వాపోయారు. అప్పులు చేసి తోటను ఏర్పాటు చేసుకున్నానని మంటల్లో మొక్కలు కాలిపోవడంతో నష్టపోయానని తెలిపారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని బొగ్గుల రత్నమ్మ ప్రభుత్వాన్ని కోరారు.



మంటల్లో కాలిపోతున్న మామిడి మొక్కలు

### భక్తులకు అనుకూలంగా...

## వసతులు కల్పించాలి



కోనేరు దగ్గర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీఓ సందీప్ కుమార్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కాల్వబుగ్గలో వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని ఆర్డీఓ సందీప్ కుమార్ ఆదేశించారు. గురువారం ఆయన తహశీల్దార్ విద్యాసాగర్‌తో కలిసి ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ మద్దిలేటి, ఆలయ చైర్మన్ కాటినేని నారాయణ, ప్రధాన అర్చకులు కల్లె లక్ష్మీ నారాయణ శర్మలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కోనేరులో చేపడుతున్న శుభ్రత పనులు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తీసుకుంటున్న చర్యలను ఆర్డీఓ సమీక్షించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, క్యూలైన్లు అన్ని అంశాల్లో సమన్వ యంతో పనిచేసి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని ఆలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శంకర్ మాణిక్యం, రెవెన్యూ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధ్యంతర భృతిపై ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** ప్రభుత్వం 12వ వేతన సవరణ నియ మించి మధ్యంతర భృతి మంజూరులో చిత్తశుద్ధి చూపాలని ఉపాధ్యాయ సంఘం ఎస్టీయు డిమాండ్ చేసింది. లేనిపక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని వెల్లడించింది. నంద్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట రాష్ట్రోపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు శనివారం ఎస్టీయు నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎస్.చంద్రశే ఖర్, ప్రధాన కార్యదర్శి అజాంబేగ్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు మేనిఫెస్టోలో ఇచ్చిన 12వ వేతన సవరణ క మిషన్ నియమిస్తామన్నారు. మధ్యంతర భృతి చెల్లిస్తామన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులకు ఆమోద యోగ్యమైన విధానాన్ని రూపొందిస్తామని హామీ ఇచ్చిందన్నారు. రూ. 34వేల కోట్ల రిరియర్స్ బకాయిల చెల్లింపుకు రోడ్ మాప్ తయారు చేస్తామ న్నారు. క్రమం తప్పకుండా కేంద్రంతో పాటు కరవు భత్యాలు చెల్లిస్తామన్నారు. తీరా ప్రభుత్వం గద్దెనెక్కిన తరువాత హామీలను పెడచెవినపెట్టిందన్నారు. రాష్ట్ర అ దనపు ప్రధాన కార్యదర్శి వై.వెంకటరామిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శివశంకర్, రాష్ట్ర కార్యదర్శి ఇక్బాల్‌బాషాలు మాట్లాడుతూ ఉద్యోగుల హెల్త్ స్కీమ్ కొరకు ఉద్యోగుల నెల జీతాల నుంచి మినహాయింపులు చేస్తున్నా ఈహెచ్ఎస్ విధానం లో ఏలాంటి పురోగతి లేకపోవడంతో నానాటికి ఉద్యోగుల కుటుంబసభ్యుల వైద్య ఖర్చులు, విపరీతంగా పెరిగిన మెడికల్ రీయింబర్స్ మెంటు గరిష్ట పరిమితి రూ.2 లక్షలు దాటక పోవడంతో ఉద్యోగులు ఆర్థికంగా అప్పుల పాలవుతున్నారన్నారు. ఉద్యోగులకు ఇన్ని సమస్యలు ఉన్నా ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. ఉపాధ్యాయులకు బోధన కంటే బోధనేతర కార్యక్రమాలపై ఎక్కువ ఒత్తిడి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం యోగా దినోత్సవం, తల్లిదండ్రుల సమావేశాలంటూ గిన్నిస్ రికార్డులకు ప్రాకులాడటం బాధాకరమన్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు మౌలాలి, రాష్ట్ర మాజీ కార్యదర్శి గోపాలకృష్ణ, రాష్ట్ర మాజీ అదనపు ప్రధాన కార్యదర్శి ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్లు వెంకట రత్నం, రమణ, సురేషప్ప, వెంకట నాయక్, శివ ప్రసాద్, నూరుల్లా, అమీర్, నాగేంద్ర కుమార్, ప్రసాద్, శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.





మోకాళ్లపై నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు